www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 14 అక్టోబర్ 2023
5
అన్నమయ్య



ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



మాట్లాడుతున్న ఈశ్వర్‌ప్రసాద్

ప్రజాశక్తి-రాయచోటి టౌన్ : ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మాసాపేట శ్రీలక్ష్మి వెంకటేశ్వర జడిపిలో కన్వకేషన్ పట్టా ప్రదానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడు-నేడు కార్యక్రమం చేపట్టడంతో పాఠశాల రూపురేఖలు మారాయన్నారు. నాడు-నేడు కింద ఆధునీకరించిన ప్రభుత్వ పాఠశాలలు, అదనపు తరగతి గదులను ఏర్పాటు అయినాయి అని ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక వసతులు పరిశీలించి, విద్యార్థులకు గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ఆధునీకరణకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో నాడు-నేడు కార్యక్రమం చేపట్టారని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ నరేంద్ర, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ గిరీష్, ఎమ్మెల్యే శ్రీనివాసులు

ప్రజాశక్తి-పుల్లంపేట

స్థానిక సమస్యలకు స్థానికంగానే పరిష్కారం అందించేలా మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ గిరీష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల కాంప్లెక్స్‌లో తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గిరీష్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, రాజంపేట ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రానికి విచ్చేసిన కలెక్టర్, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులకు కృష్ణంపల్లి ఎంపిపి స్కూల్ విద్యార్థులు పూలు చల్లుతూ కోలాట నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. బాల్య వివాహాలను నివారించాలనే అంశంపై చేసిన నృత్యం ఆకట్టుకుంది. కొత్తపేట ఉన్నత పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో ఆ పాఠశాల విద్యార్థులు చెట్ల పెంపకం, వాటి ప్రాముఖ్యతపై చేసిన నృత్యాలు చెట్లను కాపాడాల్సిన ఆవశ్యకతను చాటి చెప్పాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా జిల్లా యంత్రాంగం మొత్తం మండల కేంద్రానికి వచ్చిందన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో జగనన్నకు చెబుదాం స్పందన నిర్వహిస్తున్నా కూడా గ్రామ స్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దృష్టికి రావడం, జిల్లా కేంద్రానికి రాలేని వారి కొరకు మండల స్థాయిలోనే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందన్నారు. ఇక్కడ అందిన సంక్షేమ పథకాల అర్జీలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఏవైనా కొన్ని సాంకేతిక కారణాలతో అధికారులు సత్వరంగా పరిష్కరించలేని జిల్లా స్థాయి కానీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. అంటరాని తావు లేకుండా పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. రెవెన్యూ పరంగా మండలంలోని ప్రతి చిన్న సమస్య స్థానిక తహశీల్దార్ నరసింహ కుమార్ స్థానిక సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి మండల అధికారి కూడా తమ తమ శాఖలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. మండల పరిధిలోని కొన్ని శాఖల అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మండల స్థాయి జగనన్నకు చెబుదాం ఒక అద్భుతమైన కార్యక్రమమని తెలిపారు. ప్రతి పథకం అర్హులకు అందాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసులు, ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి, జడ్‌పిటిసి రామనాథం, సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ నరసింహకుమార్, ఎంపిడిఒ రఘురాం, ఎస్‌ఐ రఘురాం, మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నవీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

- విచ్చలవిడిగా వెలసిన అక్రమ కట్టడాలు
- రోజురోజుకు పెరుగుతున్న ఆక్రమణలు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ భూములు ఆక్రమించినా అడిగేవారు ఉండరన్న ధీమాతో కబ్జాదారులు పేట్రేగిపోతున్నారు. అధికార, అంగబలమే ఆసరాగా భూములు ఆక్రమించి దర్జాగా కొందరు అక్రమంగా కట్టడాలు, మరికొందరు పంటలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కులుండవు. అయినా కొందరు అక్రమార్కులు వాటిని చదును చేసుకుంటున్నారు. తమ ఆధీనంలో ఉంచుకుని ఐదారు సంవత్సరాల తర్వాత వాటిని ఇతరులకు విక్రయించుకుంటున్నారు. నగర పంచాయతీ పరిధిలోని పేయింటర్స్ కాలనీలో కబ్జాలు చేయడం సర్వ సాధారణంగా మారిపోయింది. ప్రభుత్వ స్థలం కనపడితే అది నగర పంచాయతీకి సంబంధించిందా? లేకుంటే ఆర్ఎంబిదా? అనే తేడా లేకుండా ప్రభుత్వ స్థలం కనపడితే చాలు వేసేయ్ పాగా అన్నట్లు వేసేయడం ఆనవాయితీగా మారింది. ఇంత జరుగుతున్న అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసుకుంటూ పోతున్నారు. ఒకటినైనా కూల్చివేసి ప్రభుత్వ అధికారులు ఉన్నామని నిరూపించుకుంటారో లేదోనని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు. ఈ విషయం వారి దృష్టికి వెళ్లలేదా అంటే వెళ్తున్నా కూడా నిర్లక్ష్యంగా ఉండడంతో కబ్జాదారుల పని సులువైపోతోంది. బి.కొత్తకోట పట్టణంలోని సమీపాన ప్రభుత్వ కాలువగా ఉన్నదాన్ని సైతం ఇంటి నిర్మాణం చేపట్టి మోల్డింగ్ వేసేస్తున్నారు. ఈ విషయం స్థానిక ప్రజల ద్వారా తెలుసుకున్న కమిషనర్ మనోహర్ నిర్మాణం పని ఆపాడే తప్ప, ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న కట్టడాన్ని కూల్చివేయలేదు. పట్టణంలో ఇంత జరుగుతున్నా కలెక్టర్ గిరీష్ అధికారుల చేత అక్రమ కట్టడాలు కూల్చివేయడానికి అధికారులకు అనుమతులు ఇవ్వలేదేమోనని సందేహాలు తలెత్తుతున్నాయి. ఇటువంటి కబ్జాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్, రెవెన్యూ అధికారులకు అక్రమ కట్టడాలు కూల్చివేసి తొలగించాలని ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ స్థలం కబ్జా చేయాలంటే అధికారులు కూల్చివేస్తారని అభిప్రాయానికి కబ్జాదారులు రావాలని ప్రజలు కోరారు. పలుకుబడి ఉపయోగించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు సందేహాలకు దారితీస్తుందని ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు.



పేయింటర్స్ కాలనీలో అక్రమంగా చేపట్టిన ఇంటి నిర్మాణం

సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన

ప్రజాశక్తి-రాయచోటి

మాదకద్రవ్యాల నిర్మూలనలో వైద్య, విద్యా శాఖల అధికారుల పాత్ర కీలకమని, సమిష్టి కృషితోనే నిర్మూలన సాధ్యమవుతుందని కలెక్టర్ గిరీష, ఎస్‌పి బి.కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అటవీ, విద్య, వైద్య తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీలేరులో మాదకద్రవ్యాల వాడకం ఉన్నట్లు తెలుస్తోందని, దానిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు. కఠిన చర్యలు లేకుంటే దీనిని అరికట్టడం సాధ్యం కాదని జిల్లా ఎస్పీకి సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధకానికి వైద్య శాఖ చేపట్టిన కార్యక్రమాల మీద ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేసి చూపించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల వాడకానికి వ్యసనపరులైన వారు ముందుగా వైద్యుల దగ్గరికి వస్తారని, వారికి తగిన సమాచారం ఉంటుందని అటువంటి సమాచారాన్ని రికార్డు చేసి చూపించాలని ఆదేశించారు. జిల్లాలో వాడుతున్న మాదకద్రవ్యాలు ఏవి, అవి ఎక్కడ అమ్ముతున్నారో తనిఖీ చేసి తెలుసుకోవాలని జిల్లా డ్రగ్స్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ తదితర కళాశాలలో తప్పనిసరిగా మాదకద్రవ్యాల నిర్మూలన కమిటీలు ఏర్పాటు చేయాలని, వాటి పనితీరును ప్రతి నెల పర్యవేక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని కోణాలలో చర్యలు చేపడుతున్నామని కలెక్టర్‌కు వివరించారు. పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, అటవీ శాఖ, వైద్య, విద్య, ఏపీఎస్ఆర్టీసీ తదితర అన్ని శాఖల సమన్వయంతోనే మాదకద్రగాల నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. రాజంపేట మదనపల్లి, రాయచోటి డివిజన్లో వారీగా పోలీసు శాఖ వారు తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్‌కు వివరించారు. మదకద్రగాల వినియోగం నిర్మూలన కోసం 14500, 7382296118 టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, విద్యా, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ఇవిఎంల ఎఫ్ఎల్‌సికి హాజరవ్వాలి : గిరీష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

ఈ నెల 16వ తేదీ నుంచి నిర్వహించే ఇవిఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరుకావాలని కలెక్టర్ గిరీష రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ గిరీష, ఇవిఎంలు, వివి ప్యాట్స్‌ల ఎఫ్ఎల్‌సిపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్‌సిలో ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి దాదాపు 20 రోజులు పాటు ఓటింగ్ యంత్రాల చెకింగ్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో ఎక్కడ చిన్న తప్పు జరగడానికి వీలు లేదన్నారు. రాయచోటి పట్టణంలోని మార్కెట్ యార్డు వద్దనున్న ఇవిఎం గోడౌన్లలో నిర్వహించే ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ కోసం అవసరమైన సిసి కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్, పటిష్ట పోలీసు బందోబస్తు, కంట్రోల్ రూమ్ తదితర ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. చెకింగ్ హాల్లోకి సెల్ ఫోన్‌లు, అనుమతి లేదన్నారు. జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ పార్టీ తరపున ఏడు మందికి సంబంధించిన ఫొటోలు ఆథరైజేషన్ లెటర్ వెంటనే ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని చెకింగ్ హాల్లోకి వచ్చేవారు తప్పక గుర్తింపు కార్డు ఉండాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, రాజంపేట ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ చెంగల్రాయుడు

బాబు, పవన్‌లకు జగన్ క్షమాపణ చెప్పాలి :'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు డిమాండ్ చేశారు. బాబు, పవన్‌లపై సామర్లకోటలో జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు స్పందిస్తూ శుక్రవారం టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన నేతలు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించిన 2.80 లక్షల ఇళ్లకు గానూ 5 లక్షల ఇళ్లు మాత్రమే పూర్తయినట్లు ఇటీవల వైసిపి నాయకుడే చెప్పడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. బెంగళూరు నగరంలో 12 ఎకరాలలో, లోటస్ పాండ్‌లో 6 ఎకరాలలోనూ విలాసవంతమైన భవనాలు నిర్మించి కాకులు, గుడ్లగూబలకు ఆవాసాలుగా చేసిన జగన్ పవన్ కళ్యాణ్ ఇల్లు నిర్మించుకుంటే అక్కకు వెళ్ళబోసుకుంటున్నాడని విమర్శించారు. చంద్రబాబు నాయుడు హైదరాబాద్ వెళ్తాడని ఆరోపించే ముందు జగన్ పులివెందులలో ఉంటున్నాడేమో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికలలో ఓటమి ఖాయమని గ్రహించి జీర్ణించుకోలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నాడని, ప్రజలు ఓటు అనే ఆయుధంతో జగన్ రెడ్డికి చరమగీతం పాడతారని తెలిపారు.

యోగా పోటీలకు జడ్‌పి పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఈ నెల 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల 6వ తరగతి చెందిన విద్యార్థులు ఎస్.ఆఫ్రిన్, కె.చరణ్ తేజ ఎంపికైనట్లు పాఠశాల హెడ్ మాస్టర్ సుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సి.జలజలు తెలిపారు. ఈ నెల 12న తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తిలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ఈ విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఇరువురు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.



యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పేదలకు కూరగాయలు పంపిణీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలం చిత్తూరు బస్టాండ్, వాల్మీకి సర్కిల్‌లో జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి శిష్యుడు సల్మాన్ ఖాన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకి ఉచితంగా కూరగాయల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాందాస్ చౌదరి మాట్లాడుతూ సల్మాన్ ఖాన్ వ్యక్తిగత కారణాల రీత్యా విదేశాల్లో ఉంటున్నాడని, ప్రతి సంవ త్సరం తన సంపాదనలో కొంత భాగం పేద ప్రజలకి ఇవ్వడం మా అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన బాటలో నడవడం చాలా సంతోషదాయకమని అతనికి కృతజ్ఞతలు తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో జనసేన, టిడిపిల కలియకతో సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, రెడ్డెమ్మ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేపటి నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-పీలేరు

ఈ నెల 15 నుంచి దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు పీలేరు శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ ఆలయ కార్య నిర్వహణాధికారి సి.రవీంద్ర రాజు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాధవరం భాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు ఈ మేరకు సమాచారం అందించారు. అన్నమయ్య జిల్లా, పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ (గంగమ్మ ఆలయం)లో ఈ 15 నుండి 23వ తేదీ వరకు దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో అమ్మవారు వేర్వేరు అలంకరణలతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని చెప్పారు. కార్యక్రమంధర్మకర్తలు ఎస్.నాగమణి, జి.అనూరాధ, ఎం.కృష్ణప్ప, జి.రాజేశ్వరి, డాక్టర్ ఇ.సహదేవయ్య, కె.సురేష్, ప్రధాన అర్చకులు కృష్ణస్వామి, ఆలయ పూజారి ఎ.ఆంజనేయులు పాల్గొన్నారు.

శ్రీజ్ఞానాంబికా కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో బిబిఎ మొదటి, రెండవ, మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఫుడ్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను కళాశాల కరెస్పాండంట్ ఆర్.గురు ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్టాల్ పెట్టి అందులో వ్యాపార మెలకువలు తెలుసు కున్నారని, వాణిజ్య నైపుణ్యాలు, సేల్స్ ప్రమోషన్ స్కిల్స్, ప్రొడక్షన్ స్కిల్స్, బిజినెస్ డెవలప్మెంట్ స్కిల్స్ నేర్చుకోగలిగారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమాదేవి, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-పీలేరు

ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ విధిగా వినియోగించాలని, ప్రమాదాల్లో ప్రాణరక్షణకు అవి ఎంతో ఉపకరిస్తాయని పీలేరు అర్బన్ సిఐ మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక స్టేషన్ ఆవరణంలో పోలీస్ సిబ్బందికి హెల్మెట్ వినియోగ ఆవశ్యకత గురించి వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ వాడ్డం తప్పనిసరిని, తద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని చెప్పారు. ప్రమాదం జరిగినప్పటికీ తలకు గాయాలు కాకుండా రక్షింపబడతారని, తద్వారా కుటుంబం కూడా ఇబ్బంది పడకుండా ఉంటుందని సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ఐ నర్సింహుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇందుకు సంబంధిత వార్డులలోని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా, డివిజన్ సబ్ యూనిట్ అధికారి వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం పురపాలక కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, వార్డు ఆరోగ్య కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ 29వ వార్డులో అంటు వ్యాధులు '0' శాతానికి వచ్చే విధంగా క ృషిచేసిన శానిటేషన్, వార్డ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, వార్డు ఆరోగ్య కార్యదర్శులను అభినందించారు. రానున్న వర్షాకాలంలో ప్రజలు తమ ఇంటి ముందు ఎక్కువ మురుగునీరు నిల్వ ఉంచుకోకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ పి.శేషఫణి, అసిస్టెంట్ ఇంజనీరు జి.మల్లేషుడు, యూనిట్ అధికారి ఎస్.ఎస్ దాస్, వైద్యాధికారులు ఎస్.మస్తాని, అశోక్, చైతన్య, 13వ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, ఆరోగ్య కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్



రక్తదానం చేస్తున్న యువకుడు

రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని హీబా బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పఠాన్ మహమ్మద్ అన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలం వీర నాగిరెడ్డిపల్లికి చెందిన వేమారెడ్డి నందిని అనే మహిళ శుక్రవారం ప్రసవం కొరకు అమరావతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చేరింది. అకస్మాత్తుగా రక్తం అవసరమని డాక్టర్లు సూచించడంతో వెంటనే హీబా బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు పఠాన్ మహమ్మద్ అలీని ఆమె బంధువులు సంప్రదించడంతో వెంటనే అయన ఫైరోజ్ అనే యువకుడి చేత శ్రీ దీప బ్లడ్ సెంటర్‌లో బి పాజిటివ్ రక్తదానం చేయించి గర్భిణికితికు అందజేశారు. కార్యక్రమంలో మొఫీజ్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సులోచనమ్మ, వెంకటేష్ పాల్గొన్నారు.

అభివృద్ధిని విస్మరించిన సిఎం జగన్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఎప్పుడు పెళ్లిళ్ల పెళ్ళాల గురించి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధిని విస్మరించారని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా పార్లమెంటరీ సమన్వయ కర్త, స్టేట్ ఫైనాన్స్ కమిటీ సభ్యులు మైఫోర్స్ మహేష్ ఆరోపించారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి గురించి జగన్మోహన్‌రెడ్డి నొక్కని బటర్ల గురించి పోలవరం, రాజధాని గురించి మాట్లాడుతుంటే మన చేతగాని ముఖ్యమంత్రి పదేపదే పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్లిళ్లు, పెళ్ళాల గురించి మాట్లాడటం అతని చేతకానితనాన్ని సూచిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి, జగన్ మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రాబోయే ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సందీప్ రెడ్డి, శ్రీనాథ్, వీర మహిళ నాయకురాలు సునీత, జనసేన పార్టీ నాయకులు అప్సర్, శమీ, దేవేంద్ర, పవన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన నాయకులు మహేష్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిసి జనగణన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

దేశవ్యాప్తంగా బిసి కుల జనగణన జరగడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేసిందని ఆ పార్టీ మదనపల్లె పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో 1931లో బిసి కుల జనగణన చేశారని, అప్పటి నుండి ఇప్పటి వరకు జనాభాలో 50 శాతం కలిగిన బిసి కుల జనగణన జరగలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే బిసి అభివృద్ధి, కుల గణనపై చిత్తశుద్ధితో ఈ కార్యక్రమానికి ఆమోదం తెలిపిందన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా నాలుగు రాష్ట్రాలలో అమలుకు తీర్మానం చేశారని, వాటిలో మూడు రాష్ట్రాలలో ముగ్గురు సిఎంలు, బిసిలు ఉన్నారని వివరించారు. బిజెపి 10 రాష్ట్రాలలో అధికారంలో ఉంటే కేవలం ఒక్కరు మాత్రమే బిసి ముఖ్యమంత్రి ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనాకుమారి, వై.సురేంద్రరెడ్డి, మహబూబ్ పీర్, మహమ్మద్ రఫి, ఎల్.చలపతి, డాక్టర్ ఎస్.కె.బాషా, మహమ్మద్ అలీ, పాలేటి, ఆర్.నాగరాజు పాల్గొన్నారు.

పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు


ప్రజాశక్తి-రాయచోటి టౌన్

విద్యార్థులు చిన్ననాటి నుండే పోటీపడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని డాక్టర్ భయారెడ్డి అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెరీర్ గైడెన్స్‌పై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రమశిక్షణతో మెలగాలన్నారు. చిన్నపిల్లలు చిన్ననాటి నుండే నైతిక విలువలు పెంపొందించుకోవడం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం పాఠశాల స్థాయిలో నిర్వహించిన రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనంలో ప్రతిభ చూపిన 14 మంది క్లాస్ టాపర్స్‌కు, 45 మంది సబ్జెక్టు టాపర్స్‌కు జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలను అయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మడితాటి నరసింహారెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జయరామ నాయక్, శంకరయ్య, సర్పంచ్ రామచంద్ర పాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షులుగా అల్లా బకాష్

ప్రజాశక్తి-రాయచోటి

డిసిసి అధ్యక్షులుగా షేక్ అల్లాబకాష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా తనను నియమించిన అధిష్టానంతో పాటు మల్లికార్జునఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, నాయకులు వేణుగోపాల్, ఎన్.రఘురారెడ్డి, మయ్యప్పన్, గిడుగు రుద్రరాజు, తులసిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని జిల్లాలో పార్టీని సంస్థాగతంగా బలపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయనను షేక్‌రెడ్డి సాహెబ్, సురేంద్రరెడ్డి, మహమ్మద్ అలీ, మహబూబ్ పీర్, పటాన్ అమీర్‌ఖాన్, నరేష్, ఆకుల దినకర్, పటాన్ ఖదర్ ఖాన్, ఉభయ్ తుల్లా, వసీమ్, ఇమ్రాన్, నూరుల్లా సన్మానించారు.



అల్లాబకాష్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ మనోహర్

నగర పంచాయతీ అభివృద్ధికి కృషి : కమిషనర్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కమిషనర్ పి.ఆర్.మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వైసిపి పలమనేరు నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్అహ్మద్ సూచనలు, సలహాలతో నగర పంచాయతీ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతిరోజూ ప్రజలకు తాగునీరు వదిలేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు డ్రైయినేజీని ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నగర పంచాయతీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో నగర పంచాయతీ ఆర్ఐ శ్రీనివాసులు, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాంరెడ్డి, సచివాలయ కన్వీనర్లు ఎస్ఎస్ ఫయాజ్, ఎం.వి.కృష్ణయ్య, సంకుసబ్జీ, సాయి పాల్గొన్నారు.

16న వాహనాల వేలం

ప్రజాశక్తి-బి.కొత్తకోట : మండలంలో వివిధ కేసులో పట్టుబడిన ఆరు వాహనాలకు ఈ నెల 16న ఉదయం 11 గంటలకు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం ఆరు వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నామని సదరు వాహనాలపై ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

అక్రమ నిర్మాణాలను అరికట్టాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

స్థానిక నగర పంచాయతీ పరిధిలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని, బెంగళూరు రోడ్డులో గల పెయింటర్స్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కమిషనర్‌కు ఆ పార్టీ ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్.మనోహర్ రెడ్డి, మండల నాయకులు జి.రఘునాథలు మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న పెయింటర్స్ కాలనీలో విద్యుత్ మోటారు చెడిపోయిందని, పంచాయతీ సిబ్బంది సదరు మోటారును మరమ్మతులు చేసి అమర్చకపోవడంతో నెల రోజులుగా మంచినీటి సమస్య అధికంగా ఉందన్నారు. వీధి దీపాలు,రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కు సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎం.అష్రఫ్అలీ, ఎస్.తంబయ్య శెట్టి, ఎం.చంద్రశేఖర్, రామన్నలు పాల్గొన్నారు.

17న ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఈనెల 17న ఫ్రెషర్స్‌డేను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించడం ఆనవాయితీ వస్తోందన్నారు. ఈ ఏడాది సైతం నూతన విద్యార్థులకు గొప్పగా స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్ డేని నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమిషనర్ పి.ఆర్ మనోహర్, తహశీల్దార్ రఫీక్అహ్మద్, ఎస్ఐ రామ్మోహన్‌లు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

వడ్డేపల్లికి దారి ఏర్పాటు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని హసనాపురం పంచాయతీ వడ్డేపల్లికు వెళ్లే దారి ఇరుకుగా ఉండడంతో ఇరువైపులా రాళ్లను జెసిబితో తొలగింపజేసినట్లు హసనాపురం పంచాయతీకి చెందిన క్లాస్1 కాంట్రాక్టర్ పప్పిరెడ్డి మహేశ్వరెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, ఉపసర్పంచ్ నాగార్జునలు తెలిపారు. బుధవారం గ్రామంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం చేపట్టారు దారి ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపించాలని అధికా రులకు సూచించారు. రోడ్డు ఇరువైపులా ఉన్నా రాళ్లను జెసిబితో తొలగించి రోడ్డును వెడల్పు చేసి సమస్యను పరిష్కరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-నందలూరు: మండల పరిధిలోని మంటపం పల్లి ఫీడర్ మరమ్మతు పనులు వలన శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఒంటిమిట్ట డిఇఇ బి. మురళీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

'వాక్ ఫర్ ఫ్రీడం' పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మూమెంట్ ఇండియా వారి సౌజన్యముతో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు వాక్ ఫర్ ఫ్రీడం పోస్టర్లను ఎస్ఐ లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో కూడా ఎంతో మంది మానవులు ప్రలోభాలకు లోనై బానిసలుగా మగ్గుతున్నారని అన్నారు. వారికి సంఘీభావం తెలుపుతూ శనివారం ఉదయం 10 గంటలకు వాక్ ఫర్ ఫ్రీడం ర్యాలీని పారంభిస్తున్నట్లు తెలిపారు. యువత, ప్రజలు ఈ అవగాహన ర్యాలీలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు సిరాజ్, కళ్యాణ్, నాగేంద్ర, పురుషోత్తం, సర్పంచ్ మైనుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర పంటలతో ఆదాయం

ప్రజాశక్తి-కలికిరి

అంతర పంటలతోనే రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని ఆడిషినల్ జిల్లా ఆడిషినల్ ప్రాజెక్టు మేనేజర్ కె.యశోదమ్మ తెలిపారు. మండలంలోని పతేగడ గ్రామపంచాయతీలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పంటలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుకు నిరంతర ఆదాయం వచ్చేందుకు అంతర పంటలు వేయించడం వల్లనే సాధ్యం అవుతుందని తెలిపారు. భూమి పైన జీవ వైవిధ్యం, భూమి లోపల రకరకాల వేరు వ్యవస్థ ద్వారా అనేక రకాల సూక్ష్మ జీవులు ఉత్పన్న మవుతాయని తద్వారా మొక్కకు కావలసిన పోషకాలు సంవృద్ధిగా అందుతాయని వివరించారు. కొర్లకుంట గ్రామంలోని ప్రకృతి వ్యవసాయం ఎన్‌పిఎం షాపు ఎదుట తయారు చేసి ఉన్న ద్రవజీవామృతంను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం :'గడికోట'

ప్రజాశక్తి-రామపురం

రైతు సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సూర్యనారాయణపురం రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ఒడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పరికరాలు ఇతరత్రా అన్నీ గ్రామంలోనే అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇవి సమగ్ర వ్యవసాయ సేవా కేంద్రాలుగా ఉంటాయన్నారు. కియోస్క్ ద్వారా రైతు తనకు కావాల్సిన వాటిని ఆర్డర్ చేస్తే 48 నుంచి గంటల్లో సరఫరా చేస్తారన్నారు. భూసార పరీక్ష చేయించుకునే సౌకర్యం ఉంటుందన్నారు. రైతు భరోసా కేంద్రంలో అంతర్భాగంగా విజ్ఞాన కేంద్రం ఉంటుందన్నారు. రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గించి, సాగును లాభసాటిగా చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇందులో భాగంగా రైతుల సందేహాలను నివృత్తి చేస్తారని, ఆడియో, వీడియోల సాయంతో మెళకువలు నేర్పుతా రన్నారు. సేంద్రీయ ఎరువులైన జీవామృతం, ఘనామృతం, వేపాకు కషాయం వంటి వాటి తయారీలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఏ ఎరువు ఎందుకు అవసరమవుతుందో చెబుతారన్నారు. ఆర్బికెలలో అమ్మే ఉత్పాదకాలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందన్నారు. ఈ కేంద్రాలలో కొన్న విత్తనం మొలకెత్తకపోయినా, పురుగు మందు పని చేయకపోయినా, రైతులకు పరిహారం


రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

ఇవ్వడం జరుగుతుం దన్నారు. పంటల బీమా, ఇ-కర్షక్‌లో పంట నమోదు వంటి సేవలు లభిస్తా యన్నారు.పశు సంవర్ధక శాఖ సేవలు సైతం లభిస్తాయని తెలిపారు. పశుఆరోగ్య సంరక్షణ కార్డు, ప్రాథమిక చికిత్స, ఉచిత పశువుల బీమా వంటి వివరాలు అందుబాటులో ఉంటా యన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో గడికోట జనార్దన్ రెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపిపిలు రవిశంకర్‌రెడ్డి, సర్పంచ్ రఘురామయ్య, ఎంపిటిసి నారాయణలు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి :డిఇఒ


డిఇఒను సన్మానిస్తున్న మండల విద్యాశాఖ అధికారులు

ప్రజాశక్తి-పుల్లంపేట

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకూడదని డిఇఒ శ్రీరాంపురుషోత్తం అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని అనంతంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఇటీవల నిర్వహించిన ఎఫ్ఎ -1, ఎఫ్ఎ -2 పరీక్షల ఫలితాలను పరీక్ష ముగిసిన అనంతరమే ప్రశ్నాపత్రాలను దిద్ది మార్కులను వెల్లడించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పరీక్ష ఫలితాలలో వచ్చిన మార్పులను పరిశీలించి మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎ,బి,సి,డి గ్రేడులుగా విభజించారు. సి,డి గ్రేడు విద్యార్థుల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ చేసి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, వారం రోజుల్లో మంజూరై ఉన్న మంచినీటి శుద్ధి కేంద్రాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించడం విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించే విధంగా ప్రణాళికను రూపొందించాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ1 చక్రధర్‌రాజు, ఎంఇఒ-2 నాగ తిరుమలరావు, ఉపాధ్యాయులు నరేంద్ర, సిఆర్‌పిలు ఆనంద్, దేవేందర్ గౌడ్, లక్ష్మీదేవి, ఐ ఇ ఆర్ టి విజయ కుమారి, ఎంఐఎస్ శివ పాల్గొన్నారు.

అరటి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైతులు అరటిపంట సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వనరుల కేంద్రం డిడిఎటి సావిత్రి అన్నారు. స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి జి సుధాకర్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జివిస్ పాండురంగ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎస్ సోమశేఖర్ బృందం గ్రామంలో అరటి పంటను సందర్శించి రైతులకు సూక్ష్మ దాతు పోషకాల నివారణ ఎలా చేసుకోవాలో వివరించారు. అనంతరం మండలంలోని రైతుభరోసా కేంద్రాల ఇన్‌ఛార్జిలకు సమగ్ర పోషక యాజమాన్యం సమక్షణాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లా డుతూ అరటి పంటను ఆశించిన చెదలు నివారణకు క్లోరి ఫైరిపాస్ మందు పిచికారి చేసుకుని నివారించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్,సభ్యులు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ జోనల్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన గంగనపల్లి వెంకటరమణ, బి.రవిశంకర్ రెడ్డిలను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్, ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు ఆకేపాటి అమరనాథరెడ్డి చేతుల మీదుగా వీరు జోనల్‌స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు జయలలితకుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను దుశ్శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో ఖాదర్ బాషా, డాక్టర్ నాగేంద్రప్రసాద్, శిల్పి ఆనందాచారి, బోగా వెంకట సుబ్బయ్య, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, విజయకుమారి, మస్తాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

ప్రజాశక్తి-నందలూరు

నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరదేవి ఆలయంలో ఈనెల 15 నుంచి జరగనున్న దసరా ఉత్సవాలకు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాతరెడ్డి, ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కో-ఆప్షన్ సభ్యులు కలీం లకు ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహశ్రేష్టి, మేడా వెంకటకుమార్, గెలివి రమేష్, వల్లంకొండు చంద్ర, యంబలూరు నరసింహప్రసాద్ పాల్గొన్నారు.

17న అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సమీపన నిర్మించిన నూతన అర్బన్ హెల్త్ సెంటర్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభం కానున్నట్లు వైసిపి పలమనేరు నియోజకవర్గం పరిశీలకులు ఖలీల్ అహ్మద్, సిఆర్ చిన్నికృష్ణ, కంచి బలరాంరెడ్డి, తెలిపారు అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవానికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, తమచేతులు మీదగా ప్రారంభించునున్నట్లు పలమనేరు నియోజకవర్గం వైసిపి పరిశీలకు ఖలీల్ అహ్మద్, సిఆర్ చిన్నికృష్ణ, కంచి బలరాం రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

'సాయి వికాస్'లో ముందస్తు దసరా వేడుకలు

ప్రజాశక్తి-చిట్వేలి : మండల పరిధిలోని సాయివికాస్ విద్యాసంస్థలో శుక్రవారం నవరాత్రులు ప్రారంభం కానున్న సందర్భంగా దసరా పండుగను విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రెడ్డయ్య నాయుడు మాట్లాడుతూ విజయానికి ప్రత్యేకగా విజయదశమిని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అలాగే వివిధ రకాల కొండపల్లి బొమ్మలను ఒకే చోట చేర్చి పిల్లలకు పండుగ ఔన్నత్యాన్ని వివరించడం ఆనందకమన్నారు. పిల్లలందరూ నూతన దుస్తులతో ముందస్తు దసరా వేడుకను పాఠశాల ఆవరణలో తోటి సహచరులతో కలిసి ఉపాధ్యాయుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి-కలకడ : సంబేపల్లి మండలం ఎస్‌సోమవారం పంచాయతీ అగ్రహారం, దేవళంపేట మధ్యలో ఉన్న సైద్ కరీముల్లా షాహ మస్తాన్ వారి దర్గా వద్ద ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉరుసు మహోత్సవంలో ముంబయికి చెందిన అన్వర్‌జానీ, హైదరాబాదుకు చెందిన సఫియా వర్షి వారిచే ఖవ్వాలి కచేరి అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఉరుసు మహోత్సవానికి చుట్టుపక్కల మండలాలు, గ్రామాల హిందూ-ముస్లిం ఐక్యతతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-కలికిరి: ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఎస్ఐ మధుసూదనా చారి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ వాడకముపైన శ్రీనివాస డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు ఎఎస్ఐ మధుసూదనాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అతి వేగం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలకు వికలాంగులు అవుతూ, కొందరు మృత్యువాత పడుతున్నారని అన్నారు. విద్యార్థులు ప్రాణాంతకమైన ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ , హెల్మెట్ లేకుండా మోటార్ సైకల్ లను నడుపుతున్నారని అన్నా రు. అధిగ శబ్దాలను కలిగించే సైలెన్సర్ లను బిగుంచుకొని ప్రజానీ కానికి ఇబ్బంది కలిగిస్తున్నారని అన్నారు. విద్యార్థులు వాహనాలు నడుపుతూ ప్రమాదానికి గురైతే తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌సి. కొండప్ప, పిసిలు లక్ష్మినా రాయణ, విద్యార్థులు, కరెస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపల్ అజీజ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి సిఎం జగన్ :'చింతల'

ప్రజాశక్తి-కలికిరి

సంక్షేమ పథకాల సారథి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండలంలోని బీడీకాలనీ గడపగడప కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి అర్హులకు పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.వైసిపి పాలనలో ఉచిత పథకాలు అర్హత గల ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా గతంలో ఎన్నడు లేనివిధంగా పారదర్శకంగా, ఎక్కడా అవినీతి చోటు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో వేయడం ఇదే మొదటి సారి అని, గతంలో పాలించిన ప్రభుత్వాలు ఎక్కడ ఎప్పుడు ఈ విధంగా చేయలేదని దీనిని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. నవర త్నాలలో భాగంగా ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం ఏదో ఒక లబ్ధి చేకూరి పేద ప్రజల్లో ఆర్థిక అభివృద్ధి చెందడం, అభివృద్ధి, కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్‌రెడ్డి, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, మాజీ మార్కె పెడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, జిలా ఎస్‌సి సెల్ కార్యదర్శి హరి, ఎంపిడిఒ గంగయ్య యాదవ్, తహశీల్దార్ భాగ్యలత, పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే 'మేడా'

ప్రజాశక్తి-సుండుపల్లె

ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. పేదవాడు ధనవంతుడితో సమానంగా వైద్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ వైఎస్ఆర్ ప్రారంభించారని అన్నారు. కార్యక్రమంలో సుండుపల్లి మండలాధ్యక్షులు, జడ్‌పిటిసి ఇస్మాయిల్ బాషా, ఎంపిపి రాజమ్మ, ఎంపిటిసిలు పెద్దినేని కాలువ ఉపసర్పంచ్, వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. **రామాపురం :** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్యం అందుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని సూర్యనారాయణపురంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట జనార్ధన్ రెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, వైస్ ఎంపిపిలు రవిశంకర్ రెడ్డి, సర్పంచ్ రఘురామయ్య పాల్గొన్నారు. **కలకడ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలలో స్పందన లభిస్తున్నదని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని దేవులపల్లి పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ఎంపిపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, వైద్యాధికారులు కిషోర్ కుమార్ రెడ్డి, మల్లికార్జునరావు, జవహర్, మోహన్, సెక్రటరీ శివకుమార్, సుబ్రహ్మణ్యం ఐసిడిఎస్ సిబ్బంది, ఆశా పాల్గొన్నారు. **గాలివీడు:** గరుగుపల్లి ఆరోగ్యకేంద్రంలో సర్పంచ్ జానకమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిపి-1 మిట్టపల్లి యదు భూషణ్‌రెడ్డి పాల్గొన్నారు. పేదల ఇంటి వద్దకే వైద్యం అందించిన ఘనం సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జిల్లా పద్మావతమ్మ , వైస్ ఎంపిపి-2 గాలి శ్రీనివాసులు, ఎంపిడిఒ శేఖర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి ఆంజనే యులు నాయక్ రామాం జనేయరెడ్డి, మండల కన్వీనర్ వెంకటరెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. **నందలూరు :** మండల పరిధిలోని ఆడపూరు గ్రామంలో సర్పంచ్ చైతన్య భారతి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిం చారు.కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు నందలూరు భాస్కర్‌రెడ్డి, సురేంద్ర నాథ్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. **రాయచోటి :** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే సిఎం జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలం శెట్టిపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం సందర్శనలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, జడ్‌పిటిసి గొర్ల కవిత, మాజీ జడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డివెంకటరమణారెడ్డిలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. **చిట్వేలి:** మండల పరిధిలోని మైలపల్లె పంచాయతీలో గ్రామ సర్పంచ్ రాజమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసిపి సీనియర్ నాయకులు ఎల్ వి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. **తంబళ్లపల్లె:** రాష్ట్రంలో ప్రజలకు అందరికీ ఆరోగ్య భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చమర్తి జగన్మోహన్‌రాజు

చంద్రబాబుపై వైసిపి కుట్ర : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి అధినేత చంద్రబాబునాయుడును ఆరోగ్యంగా ప్రజాక్షేత్రంలోనికి రానివ్వకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్‌రాజు ఆరోపించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు ఆరోగ్య పరీక్షలు చేసిన వైద్యులు కాకుండా జైలు సూపరిండెంట్ హెల్త్ రిపోర్ట్ ఇవ్వడం దేనికి సంకేతమని, అసలు నివేదిక ఇవ్వడానికి సూపరింటెండెంట్ సంతకం పెట్టడానికి అతనికి అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. నలభై సంవత్సరాలకు పైగా రాజకీయ జీవితం,15 ఏళ్ళు ముఖ్య మంత్రి గా పని చేసిన వ్యక్తి 73 సంవత్సరాల వయసులో వున్న చంద్రబాబుకు వైద్య పరీక్షలు చేసే అంశములో జాగ్రత్త వహించాలన్నారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలంటే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యం చేయించాలని అన్నారు. చంద్రబాబు ను తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.**రాయచోటి :** ప్రజా క్షేత్రం నుంచి చంద్రబాబు నాయుడును దూరం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి కుట్ర కొన్నారని తక్షణమే చంద్రబాబును సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి 34 రోజులుగా జైలుకే పరిమితం చేసిన జగన్ రెడ్డి అక్కడ కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఇబ్బందులకు గురి చేయడము దుర్మార్గపు చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని రంగంపల్లె సచివాలయంలో శుక్రవారం నాడు-జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా రైల్వే కోడూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్టాల్‌ను సందర్శించిన ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి మాట్లాడుతూ పౌష్టికాహారానికి సంబంధించిన చిక్కీలు, బెల్లం అరిసెలు, బాలామృతంతో చేసిన లడ్డులు, నువ్వులు ఉంటలు, ఉలవలు, కందులు, అలసందులు, చపాతి రొట్టెలు, కూరగాయలు, ఆకుకూరలను, రాగులు, పెసలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలో రక్తహీనతను నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, సిఐటియు మండల అధ్యక్షురాలు వనజా కుమారి, సూపర్వైజర్ జయలక్ష్మి, డిప్యూటి డిఎంహెచ్ఒ డాక్టర్ సానేశేఖర్, డాక్టర్ మనోజ్ కుమార్, జడ్‌పిటిసి రామనాథం, పంచాయతీ కార్యదర్శులు వేమయ్య, శివకుమార్, డిజిటల్ అసిస్టెంట్ వెంకటరమణ, ఎ.రెడ్డెమ్మ, బి.రెడ్డెమ్మ, శ్రీదేవి, ఎల్లమ్మ, బిబి, సుబ్బలక్ష్మి, సర్పంచులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బికెలో జెడి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- పుల్లంపేట

మండల పరిధిలోని కొమ్మనవారిపల్లి రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు రైతు భరోసా, పిఎం కిసాన్ గురించి మండల అధికారులను, స్థానిక రైతు భరోసా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పంట నమోదు, 2023 ఖరీఫ్‌కు సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. యూరియా, ఎరువుల సరఫరా నిల్వల గురించి పరిశీలించారు. రైతు భరోసా కేంద్రంలోని రైతులు అందరికీ ఎరువులు అందుబాటులో ఉంచాలని ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకుని వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎరువులను సకాలంలో రైతులకు పంపిణీ చేయడానికి వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎడిఎ కవిత, మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య, మండల ఇన్‌ఛార్జి మస్తాన్ రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.


ఆర్‌బికెలో ఎరువులు, స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

క్రైం కార్నర్

బెదిరింపు కేసులో ఇద్దరు అరెస్టు

- రూ.2 వేలు నగదు రికవరీ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ఈనెల 11న మహమ్మద్ షరీఫ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసుకు సంబంధించి ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2వేలు నగదు రికవరీ చేశామని రైల్వే కోడూరు సిఐ టి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9న రాజంపేట మార్గంలో ఉన్న పెట్రోల్ బంకులో మోటార్ సైకిల్‌కు పెట్రోల్ పట్టుకుని వస్తుండగా కొత్త కోడూరు క్రాస్ రోడ్డులో నిలిచి మూత్ర విసర్జన చేస్తుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దౌర్జన్యం చేసి మహమ్మద్ షరీఫ్ వద్ద రూ.21వేల నగదు,సెల్ ఫోన్ లాక్కుని వెళ్లారని బాధితుడు పోలీసులు ఆశ్రయించగా ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశామని చెప్పారు. శుక్రవారం కోడూరు అరుంధతి వాడకు చెందిన అరిగెల నరసింహులు,రంగనాయకులు పేటకు చెందిన పి.చరణ్‌కుమార్ లను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పెట్టామని సిఐ తెలిపారు. ఈ కేసులో రేణిగుంటకు చెందిన పి.నరేష్ అలియా సురేష్‌ను అరెస్టు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు విధిస్తూ మదనపల్లి రెండవ ఎడిజె కోర్టు జడ్జి బి.అబ్రహం శుక్రవారం తీర్పునిచ్చినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామసముద్రం మండలం, దిగువబోంపల్లి గ్రామంకు చెందిన రాసింటి కదిరప్ప, కదిరంమల కుమార్తె రెడ్డెమ్మ ను మదనపల్లి మండలం బొమ్మనచెరువు పంచాయాతికి చెందిన టేకులపాలెం కు చెందిన మల్లయ్య కుమారుడు విశ్వనాథకు ఇచ్చి వివాహం చేశారన్నారు. తరువాత వీరు మదనపల్లి టౌన్‌లో బాడుగ ఇండ్లలో ఉంటూ, పాచిపని చేసుకొంటూ, విశ్వనాథ టీ షాపులో పని చేసుకొంటూ జీవనం సాగించేవారు. విశ్వనాథ తన భార్య రెడ్డెమ్మ పై అనుమానం పెంచుకొంటూ 2015 వ సంవత్సరం డిసెంబరు 1 వ తేదీన మర్రికుంట చెరువులో గొంతు పిసికి నీళ్ళలో వేసినట్లు తెలిపారు. అప్పటి రామసముద్రం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసుగా నమోదు చేసి, ఈ కేసులో నింతిడుతు జె. విశ్వనాథ(35) ను డిసెంబర్ 21, 2015లో అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు తెలిపారు. మదనపల్లి రూరల్ సిఐ శివాంజనేయులు పర్యవేక్షణలో, రామసముద్రం ఎస్ఐ చంద్రశేఖర్, కోర్టు కానిస్టేబుల్ చేసిన కృషిలో కేసు వాయిదాలు జరిపించి నిందితుడికి హత్యకేసులో జీవితకాలం కారాగార కఠిన శిక్ష, రూ.2వేలు జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చినట్లు తెలిపారు. సదరు కేసులో తీవ్ర కృషి చేసినా పోలీసు సిబ్బందిని డిఎస్‌పి అభినందించినారు.